





# మనం

## నల్లగొండ

### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 15 | అక్టోబర్ | 2026 | పేజీలు 9 | www.manamepaper.com


## ఫామ్-18 ద్వారా గ్రాడ్యుయేట్

# ఓటర్ల నమోదు పెంచాలి

### జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్ ఓటరు నమోదుకు సంబంధించి ఫామ్-18 ద్వారా ఓటరు నమోదును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టరేట్ నుంచి గ్రాడ్యుయేట్ ఎన్నికల పరిధిలోని జిల్లాల డీఆర్వోలు, ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుకు వచ్చిన, దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.

నల్లగొండ –అక్టోబర్ 14 (మనం ప్రతినిధి) : ఉపాధ్యాయులు, డిగ్రీ కళాశాలల విద్యార్థులు, అర్హులైన గ్రాడ్యుయేట్లలో అవగాహన కల్పించి ఓటరు నమోదును పెంచాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఫారాలను డౌన్‌లోడ్ చేసి పోలింగ్ స్టేషన్ వారీగా క్రమబద్ధీకరించాలని ,ఎన్నికలు

- మిగతా 9లో..



## బాధితులకు సత్వర

# పోలీస్ సేవలు

దర్యాప్తులు వేగవంతం చేసి కేసుల్లో శిక్షలు పడేలా కృషి

అసాంఘిక కార్యకలాపాలు అక్రమ రవాణాపై కఠిన చర్యలు

కోదాడ డివిజన్ పోలీస్ అధికారుల సమీక్షలో జిల్లా ఎస్పీ కె నర్సింహ

సూర్యాపేట అక్టోబర్ 14 (మనం ప్రతినిధి) : సైబర్ మోసాల నివారణకు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ భద్రత కల్పించాలని, పోలీసు సేవలు అందించడంలో ఆలస్యం చేయొద్దు

- మిగతా 9లో..

# రైతులకు విద్యుత్ కరువా?

### వ్యవసాయ విద్యుత్ కోతలతో పంటలకు తీవ్ర నష్టం

ఎండిపోతున్న పంటలను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

పడమటిపల్లి సబ్‌స్టేషన్ ముట్టడిలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



వివరాలు 2లో..

## ఎయిడ్స్ సురక్ష అమలులో

# పర్యవేక్షణ కీలకం

### హ్యాండ్‌బుక్‌లు వీడియోల ద్వారా కార్యక్రమంపై అవగాహన కల్పించాలి

హెచ్ఐవీ నియంత్రణకు 95-95-95 లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (నాకో) డైరెక్టర్ జనరల్ భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ రాకేష్ గుప్తా అన్నారు.

*– సూర్యాపేట అక్టోబర్ 14 (మనం ప్రతినిధి)*

2



# రైతులకు విద్యుత్ కరువా?



దేవరకొండ అక్టోబర్ 14(మనం న్యూస్) : దేవరకొండ నియోజకవర్గం రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం దేవరకొండ మండలం పడమటిపల్లి సబ్‌స్టేషన్ వద్ద వ్యవసాయ విద్యుత్ కోతలకు నిరసనగా రైతులు చేపట్టిన ముట్టడి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్ సరఫరా చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. విద్యుత్ అంతరాయాలు, సాగునీటి కొరతతో పంటలు ఎండిపోతున్నాయని, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులు నష్టాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు కీలకమైన పొట్ట దశలో ఉన్న సమయంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయినప్పుడు వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడంలో జాప్యం జరగడం రైతుల కష్టాలను మరింత పెంచుతోందన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉన్నప్పటికీ వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఎందుకు ఏర్పడుతున్నాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించాలని, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను తక్షణమే మార్చాలని, పంట నష్టపోయిన రైతులను గుర్తించి అర్హులకు నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, స్థానిక సర్పంచ్ పల్లా శ్రీకాంత్ రెడ్డి, సర్పంచులు మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, నాగవరం వెంకటేశ్వర్ రావు, తోటకూర వెంకటయ్య, తిరుపతి నాయక్, సంకూ కొండల్ రెడ్డి, దేప శైలేందర్ రెడ్డి, కొమ్ము రామస్వామి, నూతనకంటి రఘు, పొట్లావత్ దాస్రూ నాయక్, జిల్ల రేణు గౌడ్, సూరి, యాదయ్య, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ సురక్ష అమలులో పర్యవేక్షణ కీలకం

సూర్యాపేట అక్టోబర్ 14 (మనం ప్రతినిధి) : బుధవారం, ఢిల్లీ నుంచి జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (నాకో) డైరెక్టర్ జనరల్, భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ రాకేష్ గుప్తాలి అన్ని జిల్లాల కలెక్టర్లతో హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణకు సంబంధించి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో చేపడుతున్న కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (నాకో) డైరెక్టర్ జనరల్, భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ రాకేష్ గుప్తాలి మాట్లాడుతూ.. హెచ్ఐవీ వ్యాప్తిని తగ్గించడంతో పాటు, వైరస్ సోకిన వారిని గుర్తించి, సకాలంలో వైద్య సేవలు అందించేందుకు నిర్దేశించిన 95-95-95 లక్ష్యాల సాధనకు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. మిషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించాలి మిషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమానికి సంబంధించి ఇన్‌పుట్‌లు, ఔట్‌పుట్‌లు, ఆశించిన ఫలితాలను సులభంగా అర్థం చేసుకునేలా ప్రత్యేక హ్యాండ్‌బుక్‌ను అందుబాటులో ఉంచినట్లు వివరించారు.

వివిధ భాషల్లో వీడియోల ద్వారా అవగాహన మిషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమాన్ని సరళంగా వివరించేందుకు ఇంగ్లీష్, హిందీ, తెలుగు, కన్నడ భాషల్లో యూట్యూబ్ వీడియోలను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. కార్యక్రమ లక్ష్యాలు, అమలు విధానంపై క్షేత్రస్థాయిలో స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు.

జిల్లా స్థాయి పర్యవేక్షణకు ప్రాధాన్యం

కార్యక్రమాల అమలులో సహాయక పర్యవేక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంగా కార్యక్రమాలను అమలు చేస్తూ, ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర భాగస్వాముల సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. జిల్లాస్థాయిలో సమన్వయంతో కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో హెచ్ఐవీ సంక్రమణ రేటు ఉన్న నేపథ్యంలో, వ్యాధి నియంత్రణకు చేపట్టే కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. హెచ్ఐవీని ముందస్తుగా గుర్తించడం, బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించడం, ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా 95-95-95 లక్ష్యాల సాధనకు కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.. తల్లులు, పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ వారికి అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో రక్తదాన శిబిరాలను విస్తృతంగా నిర్వహిస్తూ, రక్త పరీక్షల సంఖ్యను మరింత పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల్లో రక్తదానం, రక్త పరీక్షల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన వారికి సకాలంలో వైద్య పరీక్షలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎంహెచ్వో వెంకటరమణ ప్రోగ్రామింగ్ అధికారి, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 15 16 తేదీల్లో ఓటరు నమోదు క్యాంపులు

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలోని అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈనెల 15.16. శుక్రవారాలు తేదీల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ప్రచార క్యాంపులు నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల ప్రచురించిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో పేర్లు లేని వారు, అలాగే 18 సంవత్సరాలు నిండి నూతనంగా ఓటు హక్కు పొందబోయే యువత మొదటిసారి ఓటర్లు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. దరఖాస్తు విధానం: కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఫారం-6 నింపి అవసరమైన పత్రాలతో పాటు డిక్లరేషన్ ఫారం నింపి (వయస్సు, నివాస ధ్రువీకరణ పత్రాలు) దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది అని తెలిపారు.

### పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో బిఎల్ఓలు

ప్రత్యేక క్యాంపు రోజుల్లో ఉదయం నుంచే సంబంధిత బూత్ లెవెల్ అధికారులు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పి ఎల్ ఏ.అన్ని పోలింగ్ కేంద్రాల్లో స్థానికంగా అందుబాటులో ఉంటారు. అదేవిధంగా అధికారులకు ఆదేశాలు నిమిత్తం సూర్యాపేట జిల్లా పరిధిలోని ఎన్నికల నోడల్ అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు ఈ ఆర్వో అందరూ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఈ ప్రత్యేక క్యాంపులు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సూర్యాపేట జిల్లాలోని అర్హులైన యువత పౌరులందరూ తమ సమీపంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును పొంది భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



# ఎఫ్‌టీఎల్ పరిధిలోనే నిర్మాణం!

## తక్షణమే పనులు నిలిపివేయాలని అధికారుల ఆదేశం

## వారం రోజుల్లో సరైన పత్రాలు చూపకపోతే నిర్మాణం కూల్చివేతకు సిద్ధం

### పరిశీలనలో తేల్చిచెప్పిన డీఈ పంతుల్య నాయక్

అనంతగిరి అక్టోబర్ 14 (మనం న్యూస్) : మండలంలోని ఖానాపురం రెవెన్యూ పరిధిలో ఉన్న కోదాడ పెద్ద చెరువు శిఖం భూమిలో చేపట్టిన భవన నిర్మాణంపై అధికారులు స్పందించారు. చెరువు భూమి ఆక్రమణ, నిర్మాణ పనులపై పలు పత్రికల్లో వార్తలు ప్రచురితం కావడంతో రెవెన్యూ, ఎన్ఎస్‌పీ అధికారులు నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణం చెరువు ఎఫ్‌టీఎల్ (పూర్తి నీటిమట్టం) పరిధిలోనే ఉన్నట్లు డీఈ పంతుల్య నాయక్ వెల్లడించినారు. నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని సంబంధితులను ఆదేశించారు. నిర్ణీత గడువులో సరైన పత్రాలు సమర్పించని పక్షంలో నిబంధనల ప్రకారం నిర్మాణాన్ని కూల్చివేసేందుకు చర్యలు చేపడతామని అధికారులు స్పష్టం చేశారు.

### అధికారుల తదుపరి చర్యలపై ఆసక్తి

కోదాడ పెద్ద చెరువు పరిధిలో భూముల ఆక్రమణలు, నిర్మాణాలపై గతంలోనూ చర్చ జరుగుతున్న నేపథ్యంలో తాజా పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. చెరువు భూమి పరిరక్షణ, ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలపై అధికారులు తీసుకునే చర్యలపై స్థానికంగా ఆసక్తి నెలకొంది. అధికారులు విధించిన గడువులో నిర్మాణదారులు పత్రాలు సమర్పిస్తారా? లేక నిబంధనల ప్రకారం కూల్చివేత చర్యలు చేపడతారా? అన్నది వేచి చూడాలి.

# ఇసుక డంపును గుర్తించిన ఎంఆర్ఐ

## అనుమతులు లేకుండా ఇసుక నిల్వ చేస్తే కఠిన చర్యలు తప్పవు

పెన్ పహాడ్ అక్టోబర్ 14 (మనం న్యూస్):మండలంలోని దోసపహాడ్ గ్రామంలో రెవిన్యూ అధికారులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు నిల్వ చేసిన అనుమతిలేని ఇసుక డంపింగ్ యాడ్ ను పోలీసులతో కలిసి బుధవారం గుర్తించడం జరిగింది ఇసుక డంపింగ్ యాడ్ ను గుర్తించిన ఎం ఆర్ ఐ రంజిత్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... గ్రామానికి చెందిన సింగం వీరలింగం కు చెందిన గ్రామ శివార్లోని ఖాళీ స్థలంలో ప్రభుత్వ అనుమతి లేకుండా నిల్వ చేసిన 4 ట్రిప్పుల ఇసుక డంపును గుర్తించి పంచానమా నిర్వహించి చట్టపరమైన చర్యల కోసం పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీసులు జోసెఫ్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు. వార్డు సభల్లో బీఎల్‌వోలు ముసాయిదా ఓటరు జాబితాలోని పేర్లను చదివి వినిపించాలని, జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే ప్రజల దృష్టికి తీసుకువచ్చి సరిచేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సభల నిర్వహణకు సంబంధించిన పూర్తి వివరాలను డాక్యుమెంటేషన్ చేయడంతో పాటు, సభల ఫొటోలు, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హులు లేదా తప్పులుగా నమోదైన పేర్లను నిబంధనల ప్రకారం పరిశీలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 27 న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలోని గ్రామపంచాయతీల్లో గ్రామసభలు, వార్డు పరిధిలో వార్డు సభలు నిర్వహించాలని అన్నారు. ఈ సభల్లో ఓటరు జాబితాలోని పేర్లను చదివి వినిపించి, ఏవైనా తప్పులు, అభ్యంతరాలు ఉంటే గుర్తించి సరిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ, వార్డు సభల నిర్వహణపై ప్రజలకు ముందుగానే విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి దశరథ, ఎన్నికల అధికారులు హాజరయ్యారు.



# పందులు లేని చండూరే లక్ష్యం

## ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించిన చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

చండూరు, అక్టోబర్ 14: మనం న్యూస్ : పట్టణ ప్రజల ఆరోగ్యం, పారిశుద్ధ్యమే లక్ష్యంగా చండూరు మున్సిపాలిటీ యంత్రాంగం ముందడుగు వేసింది. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎన్నో రోజులుగా ఎదుర్కొంటున్న పందుల బెడదకు శాశ్వత పరిష్కారం చూపాలని మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు సంకల్పించారు. "పందులు లేని పరిశుభ్రమైన మున్సిపాలిటీని ప్రజలకు అందించాలన్నదే నా ఆశయం" అని ఆయన స్పష్టం చేస్తూ, పట్టణ వ్యాప్తంగా ప్రత్యేక పందుల పట్టివేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.



### ప్రజల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యం

చండూరు పట్టణంలోని పలు వార్డుల్లో పందుల సంచారం వల్ల వీధులు అస్తవ్యస్తంగా మారుతున్నాయని, ప్రజలు తీవ్ర అభద్రతాభావానికి గురవుతున్నారని ఇటీవల మున్సిపల్ అధికారులకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో స్పందించిన చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మురుగునీటి కాలువలు, నివాస ప్రాంతాలలో సంచరిస్తూ వ్యాధులకు కారణమవుతున్న పందులను ఏరివేసేందుకు మున్సిపల్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

### సమిష్టి కృషితోనే సంపూర్ణ స్వచ్ఛత

ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. పట్టణాన్ని వ్యాధులు ప్రబలకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పందుల పెంపకం దారులు స్వచ్ఛందంగా సహకరించాలని, పట్టణ పరిధిలో మళ్లీ పందులు సంచరిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రజలందరూ ఆశించిన విధంగా పూర్తిస్థాయిలో పందులు లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దే వరకు ఈ డ్రైవ్ కొనసాగుతుందని ఆయన భరోసా ఇచ్చారు . పట్టణ అభివృద్ధికి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తీసుకుంటున్న ఈ సాహసోపేత నిర్ణయం పట్ల స్థానిక ప్రజలు వివిధ వర్గాల నుండి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# శాస్త్రవేత్తల బృందం పర్యటన



ఆత్మకూరు ఎస్ అక్టోబర్ 14 మనం న్యూస్ : మండల పరిధిలోని బోరింగ్ తండ, ఆత్మకూర్, దాచారం,గ్రామాలలో కంప సాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కే పరిమళ కే. సంజరాణి తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం హుజూర్నగర్ సమన్వయకర్త డాక్టర్ కే చంద్రశేఖర్ లు బుధవారం పర్యటించి పత్తి వరి టమాటా తదితర పంటలను కూరగాయల తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ పంటల్లో చీడపీడను గుర్తించి వాటిని నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు వరి పంట మొక్క ఏనిక దశలో ఉన్నప్పుడు పొలంలో నీటి నిలువ ఉంచడం వల్ల మంచి దిగుబడి సాధించవచ్చు అని వివరించారు.వరి పంటలు కాండం కి నల్లి ఆకునల్లి వంటి చీడ పీడల లక్షణాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని నివారణకు వ్యవసాయ శాఖ అధికారులు సూచన మేరకు తగిన చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటించి చీడపీడల పట్ల తగిన జాగ్రత్తలు పాటిస్తూ అధిక దిగుబడి సాధించాలని వారు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసా య దంతాల దివ్య, వ్యవసాయవిస్తరణ అధికారి పవన్ రైతులు పాల్గొన్నారు.

# చండీమాత రూపంలో దుర్గమ్మ

## సర్పంచ్ పెద్ది కృపాకర్ ప్రత్యేక పూజలు

మాడుగులపల్లి, అక్టోబర్ 14 (మనం న్యూస్) : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలతో మాడుగులపల్లి మండలం గారకుంటపాలెం గ్రామంలో భక్తి సందడి నెలకొంది. ఉత్సవాల్లో భాగంగా చండీమాత రూపంలో అలంకరించిన దుర్గాదేవికి గ్రామ సర్పంచ్ పెద్ది కృపాకర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకొని గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ది కృపాకర్ మాట్లాడుతూ. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొని, ప్రజల మధ్య ఐకమత్యం మరింత పెరగాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.





# ఘనంగా కనకదుర్గ అమ్మవారి 8వ వార్షికోత్సవం

## అమ్మవారిని దర్శించుకున్న బీసీ నేతలు

చండూర్, అక్టోబర్, 14, మనం న్యూస్: దేవి నవరాత్రుల శరన్నవరాత్రి వేడుకల సందర్భంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట 5వ వార్డులో శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మవారి 8వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా కొనసాగుతోంది. ఈ పవిత్ర వేడుకల్లో భాగంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి విజయ్ మరియు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బూడిద మల్లికార్జున్ విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారి ఆశీస్సులు కోరారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ కార్యనిర్వాహకులు అనంత చంద్రశేఖర్ గౌడ్ తమ ఉద్యమ సహచరులైన పానుగంటి విజయ్ మరియు బూడిద మల్లికార్జున్‌లను ఘనంగా శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి నామస్మరణతో అంగడిపేట ప్రాంతం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.



# ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాల ఆరోపణలు

## అర్హులకు అన్యాయం.. ఇష్టానుసారంగా ఇళ్ల పంపిణీ చేస్తున్నారంటూ బీఆర్ఎస్ ఆగ్రహం.. మహాదేవపూర్‌లో పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం

బీబీనగర్, అక్టోబర్ 14: (మనం న్యూస్) : ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో నిజమైన నిరుపేద అర్హులకు అన్యాయం జరుగుతోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహాదేవపూర్ గ్రామంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్హతల ఆధారంగా కాకుండా, ఇష్టానుసారంగా ఇళ్లను కేటాయిస్తున్నారని విమర్శించారు. గ్రామంలో అత్యవసరంగా ఇళ్లు అవసరమైన నిరుపేద కుటుంబాలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారు ఉన్నప్పటికీ, వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా గతంలో మొదటి విడతలో ఇళ్లు పొందిన కుటుంబాలకు చెందిన వ్యక్తులకే రెండో విడతలోనూ కేటాయింపులు చేస్తున్నారంటూ నాయకులు ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, పాలకవర్గ సభ్యులు తమకు అనుకూలమైన వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. కమిటీ సభ్యుల్లో ఒకరి కుటుంబానికి మొదటి విడతలో ఇల్లు మంజూరైనప్పటికీ, రెండో విడతలోనూ అదే కుటుంబానికి చెందిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు. ఈ విషయంపై గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకుడిని ప్రశ్నించగా, తమ ఇష్టం వచ్చిన వారికి ఇళ్లు కేటాయిస్తామని దు- రుసుగా సమాధానం ఇచ్చినట్లు వారు ఆరోపించారు.

### అర్హులందరికీ న్యాయం చేయాలి

ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉద్దేశం నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమేనని, అలాంటి పథకంలో రాజకీయ జోక్యం, పక్షపాతానికి తావుండకూడదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. నిజంగా ఇల్లు లేని పేదలు, శిథిలావస్థలోని ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలను గుర్తించి, పారదర్శకంగా అర్హతల ఆధారంగా ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. కేటాయింపులపై అధికారులు సమగ్ర విచారణ జరిపి, అర్హులకు న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు మహాదేవపూర్ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేసి, ఇళ్ల కేటాయింపుల్లో పారదర్శకత పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, బీఆర్ఎస్పీ మండల అధ్యక్షుడు పచ్చిమట్ల వంశీ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు దండెం వెంకటేష్, మాజీ వార్డు సభ్యుడు మునిగల్ల మధు, నాయకులు ఆకుల ప్రవీణ్, ఎంఆర్పీఎస్ మండల అధికారిక ప్రతినిధి దేవరకొండ రమేష్, మునిగల శివ తదితరులు పాల్గొన్నారు.




## బీబీనగర్‌లో నేడు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### ముఖ్య అతిథిగా హాజరుకానున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం

బీబీనగర్, అక్టోబర్ 14: మండల కేంద్రంలో గురువారం (నేడు) స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు బీబీనగర్‌లోని ఫేమస్ ఫంక్షన్ హాల్‌లో జరిగే ఈ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

### ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలి

### సీఐటీయూ మండల కన్వీనర్ బండారు శ్రావణ్ కుమార్




బీబీనగర్, అక్టోబర్ 14(మనం న్యూస్): భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను రద్దు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ బండారు శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో బీబీనగర్ మండలంలోని వెంకిర్యాల, రాఘవాపురం, మగ్దంపల్లి, జమీలాపేట గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్మికులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణాధారమని, ఉపాధి కోసం వలస వెళ్లినంత మాత్రాన ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించడం సరికాదన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియతో అర్హులైన పేదలు, కార్మికులు, రైతులు, మహిళలు, దళితులు, మైనారిటీలు, వలస కార్మికుల ఓటు హక్కు నష్టం కలుగుతోందని ఆరోపించారు. తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని, ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకుడు బండారు శ్రీరాములు, సమన్వయ కమిటీ కన్వీనర్ సిల్వర్ రమేష్, నాశబోయిన నరసింహ, ఎర్ల పద్మ, మంద యాదగిరి, మేకల బాబు, ఉప్పల రాణి, బుర్గుపల్లి సుజాత, మైసమ్మ, కషపాక ఇందిరమ్మ, యాకారి లింగం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువులో లోకాయుక్త నిజనిర్ధారణ కమిటీ విచారణ

### రెవెన్యూ,పంచాయతీరాజ్ అధికారులతో లోకాయుక్త ఫీల్డ్ ఎంక్వయిరీ



మేళ్లచెరువు అక్టోబర్ 14 మనం న్యూస్: మేళ్లచెరువు- మఠంపల్లి డొంకదారిని మైహోమ్ సిమెంట్స్ పరిశ్రమ అక్రమంగా కబ్జా చేసినట్లు న్యాయవాది కమతం నాగార్జున చేసిన ఫిర్యాదు పై తెలంగాణ లోకాయుక్త విచారణ కమిటీ బుధవారం వాస్తవ పరిస్థితులపై విచారణ జరిపింది. మేళ్లచెరువు గ్రామపంచాయతీ డొంకదారిని కబ్జా చేసేందుకు, మేళ్లచెరువు గ్రామపంచాయతీ అనుమతులు జారీ చేశారని, అనుమతులు జారీ చేసే ముందు డొంకదారికి ప్రత్యామ్నాయ రోడ్డును నిర్మించనున్నట్లు మైహోం సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం హామీ ఇచ్చినట్లు లోకాయుక్త లో దాఖలు చేసిన రిపోర్ట్‌లో పేర్కొన్నారు. దారినైతే కబ్జా చేశారుకానీ ప్రత్యామ్నాయ రోడ్డును నిర్మించలేదంటూ న్యాయవాది నాగార్జున తెలంగాణ లోకాయుక్తను ఆశ్రయించారు. ఫిర్యాదును స్వీకరించిన లోకాయుక్త నిజనిర్ధారణ నిమిత్తం ప్రత్యామ్నాయ డొంకదారిని నిర్మించారా లేదా అనే వాస్తవ పరిస్థితి పై రిపోర్ట్ ఇవ్వాల్సిందిగా నిజనిర్ధారణ కమిటీని లోకాయుక్త ఆదేశించినట్లు నిజ నిర్ధారణ కమిటీ అధికారి కోటేశ్వర్ తెలిపారు. విచారణలో భాగంగా మేళ్లచెరువు తాసిల్దార్ పంచాయతీరాజ్ అధికారులు, సర్వే టీం పాటు ఫిర్యాదారుడు కమతం నాగార్జున సమక్షంలో ఫీల్డ్ ఎంక్వయిరీ నిర్వహించారు. మేళ్లచెరువు-- మఠంపల్లి డొంకదారి మైహోం సిమెంట్ పరిశ్రమ మధ్యలో గుండా 1.5 కిలోమీటర్లు ఉన్నట్లు సర్వే అధికారులు లోకాయుక్త విచారణ అధికారి ముందు పేర్కొన్నారు. డొంకదారి కబ్జాకి గురైన మాట వాస్తవమేనని, ప్రత్యామ్నాయ రోడ్డు మైహోమ్ సిమెంట్ సంస్థ కల్పించలేదని, కల్పించినట్లు ఎటువంటి డాక్యుమెంట్స్ గ్రామపంచాయతీ లేవని పంచాయతీ కార్యదర్శి ఫరీద్ స్టేట్మెంట్ ఇచ్చారు. ఇదే విషయంపై పూర్తి లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని మేళ్లచెరువు తహసీల్దార్, ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీలకు నోటీసులు జారీ చేశారు. నేటి విచారణ రిపోర్టును లోకాయుక్త లో దాఖలు చేయనున్నట్లు విచారణ అధికారి కోటేశ్వర్ తెలిపారు. విచారణ సమయంలో డొంకదారి కబ్జాపై రైతులు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించారు. రైతుల స్టేట్మెంట్ రికార్డ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు తాసిల్దార్ సుధారాణి, ఎస్సై నవీన్ కుమార్, మండల సర్వేయర్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఫరీద్, జిపిఓ రవి, రైతులు పోలీసులు పాల్గొన్నారు.

## మీ ఓటు.. మీ హక్కు..

### పట్టాభద్రులారా ఓటరుగా నమోదు చేసుకోండి



కోదాడ, అక్టోబర్ 14(మనం న్యూస్): ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును పొందేందుకు ఓటరుగా నమోదు చేసుకోవాలని పలువురు నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకుని, భవిష్యత్తులో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు అర్హత ఉన్నప్పటికీ, చాలామంది పట్టభద్రులు ఇప్పటివరకు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోకపోవడం వల్ల ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోయే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన పెంచుకోవడంతో పాటు, ఇతర పట్టభద్రులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని సూచించారు.నవంబర్ 6 వరకు గడువు.. చివరి నిమిషం వరకు వేచి చూడొద్దు!పట్టభద్రుల ఓటరు నమోదుకు 2026 నవంబర్ 6 చివరి తేదీగా పేర్కొంటూ, అర్హులైన వారు గడువు ముగిసే వరకు వేచి చూడకుండా ముందుగానే తమ దరఖాస్తులను సమర్పించాలని నాయకులు సూచించారు. ఓటరు నమోదుకు అవసరమైన అర్హతలు, ధ్రువపత్రాలు, దరఖాస్తు విధానం తదితర వివరాలను సంబంధిత ఎన్నికల అధికారుల ద్వారా తెలుసుకుని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పరిధిలోని పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమతో పాటు తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు, పరిచయస్తుల్లో అర్హులైన పట్టభద్రులకు కూడా ఓటరు నమోదు ప్రాముఖ్యతను వివరించాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగుల ఇబ్బందులు, విద్యావంతుల ఆశయాలు, ఉద్యోగ అవకాశాలు వంటి అంశాలపై తమ అభిప్రాయాలను ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తం చేసేందుకు ఓటు హక్కు ఒక ముఖ్యమైన సాధనమని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో పేరు నమోదై ఉండటం ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనేందుకు తొలి అడుగు అని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు బాధ్యతగా వ్యవహరించి ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని కోరారు. పట్టభద్రులందరూ చైతన్యవంతులై తమ ఓటు హక్కును పొందడంతో పాటు, ఎన్నికల సమయంలో దానిని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్నవారు.ఈ ఓటరు నమోదు కార్యక్రమంలో ఒరుగంటి ప్రభాకర్, సాతులూరి గురవయ్య, కట్టా సతీష్, సోంపేట బాలకృష్ణ, కోదాడ రేవంత్ రెడ్డి, ఏటుకూరి సురేష్, రాయబారపు ఆశిష్, జువ్వాజి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. గమనిక: నవంబర్ 6, 2026 ఓటరు నమోదు చివరి తేదీ అనే సమాచారాన్ని, అలాగే పట్టభద్రుల ఓటరు నమోదుకు సంబంధించిన అర్హతలు, అవసరమైన ధ్రువపత్రాలు, దరఖాస్తు విధానాన్ని సంబంధిత ఎన్నికల అధికారుల వద్ద ఒకసారి ధృవీకరించుకోవాలి.

## రోడ్డు ప్రమాదంలో ఎస్సైకు తీవ్ర గాయాలు

### పరిస్థితి విషమం

### మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలింపు

నేరేడుచర్ల అక్టోబర్ 14 మనం న్యూస్ : సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామగిరి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై సతీష్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. నేరేడుచర్ల నుంచి మిర్యాలగూడకు విధులకు వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. నేరేడుచర్ల మండలం కందులవారిగూడెం గ్రామానికి చెందిన సతీష్ కుమార్ ప్రమాదంలో గాయపడటంతో 108 అంబులెన్స్‌లో మిర్యాలగూడ పట్టణంలో గల లీలా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న



ఆయన పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న మిర్యాలగూడ డీఎస్పీ జి. రవి ఆసుపత్రికి చేరుకుని ఎస్సై సతీష్ కుమార్‌ను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు, ఇతర వివరాలపై నేరేడుచర్ల ఎస్సై గోపాల్ రెడ్డి ఎంక్వయిరీ చేస్తున్నట్లు తెలిపారు.

# మార్కెట్ యార్డును సందర్శించిన ఎమ్మెల్యే



తిరుమలగిరి అక్టోబర్ 14 (మనం న్యూస్) : తిరుమలగిరి మార్కెట్ యార్డును తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు బుధవారం సందర్శించారు. రైతులకు ధాన్యానికి వస్తున్న ధరను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మార్కెట్ యార్డుకు20 నుండి 22 వేల బస్తాలు రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కంటే రైతులకు 700నుండి 1000 రూపాయల వరకు అదనంగా ధర పలకడంతో రైతులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా మార్కెట్లో ధాన్యాన్ని విక్రయించి అధికంగా వస్తున్న ధరలు పొందాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వమని రైతుకు అండగా నిలుస్తుంది అని చెప్పారు. ఈరోజు మార్కెట్లో ధాన్యానికి గరిష్టంగా క్వింటాల్కు రూ 3639 లు, కనిష్టంగా రూ 3374 లు లభించిందని తెలిపారు. నీటి కొరత లేకుండా ఎక్కడికక్కడ నాలుగు ట్యాంకులు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. మరొక నూతన షెడ్డును ఏర్పాటు చేపిస్తామని మార్కెట్ యార్డ్ చుట్టూ సోలార్ ఫెన్సింగ్. నిర్మాణం చేయిస్తామని చెప్పారు. మార్కెట్ యాడికి వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా మార్కెట్ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయనే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతి నరేష్, కార్యదర్శి షంషీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకరి జనార్ధన్, జుమ్మిలాల్, కందుకూరి లక్ష్మయ్య, రైతులు పాల్గొన్నారు.

# పందులు పట్టివేత సిబ్బందిపై దాడి హేయం

### మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



చండూరు: అక్టోబర్ 14, మనం న్యూస్ : చండూరు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో రోజురోజుకు పందులు విపరీతంగా సంచరిస్తున్నాయి. డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలకుండా, ముందస్తు చర్యల్లో భాగంగా బుధవారం నాడు స్థానిక మున్సిపల్ పాలకవర్గం, అధికారులు పందులను పట్టించి, వాహనంలో తరలిస్తున్న సమయంలో స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర పందుల పెంపకందారులు అడ్డగించారు. పోలీసులు వారిని వారించి పంపించగా పందులను తీసుకెళ్లే వ్యాన్ వెంట పడి మునుగోడు దగ్గరలో అట్టి వాహనంను దొరికించుకొని వ్యాన్ అద్దాలను పగలగొట్టి, పందులను పట్టే వారిపై పెంపకం దారులు దాడి చేశారు. అంతలోనే మునుగోడు ఎస్సై శోభన్ బాబు సిబ్బందితో వచ్చి దాడి చేసిన వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి, కేసులు నమోదు చేశారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులును వివరణ కోరగా పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ అన్ని వీధులలో తిరిగే పందులను పట్టించామని, పందుల పెంపకందారులకు మూడుసార్లు నోటీసులు పంపామని, మున్సిపాలిటీ కార్యాలయమునకు పిలిపించి అనేకమార్లు తెలిపామని, అయినా పెంపకందారులలో మార్పు రాలేదని అన్నారు. చండూరు మున్సిపాలిటీలో సుమారు 25 వేల మంది ప్రజలు నివసిస్తున్నారని, వారి ఆరోగ్య భద్రతే మాకు ముఖ్యమని, భవిష్యత్తులో చండూరు మున్సిపాలిటీ వార్డులలో విచ్చలవిడిగా పందులు తిరిగితే సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పందులు పట్టే వారి పైన, వారి వ్యాన్ పైన దాడి చేయడం హేయమైనచర్య అని అన్నారు. దాడిలో బిఆర్ఎస్ కౌన్సిలర్ కొండ్రెడ్డి మధు ఉన్నారని, పందుల పెంపకందారులకు బిఆర్ఎస్ నాయకులు మద్దతు ఇవ్వడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు బుషిపాక వాసు, కటకం రమేష్, కోడి సుష్మా వెంకన్న, జెల్ల ధనమ్మ శ్రీనివాస్, గజ్జెల కృష్ణారెడ్డి, గురిజ మహేష్, గండూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు



# అయ్యప్ప దివ్యక్షేత్రంగా చండూరు

### ఘనంగా ప్రతిష్ఠ మహోత్సవానికి ఏర్పాట్లు

### డాక్టర్ కోడి శ్రీనివాసులు పిలుపు



చండూరు, అక్టోబర్ 14. (మనం న్యూస్) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలలోని అయ్యప్ప స్వామి దేవాలయం మాదిరిగానే, చండూరులో అత్యంత భక్తిశ్రద్ధలతో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ తేదీలను దేవాలయ నిర్మాణ కమిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అధికారికంగా ప్రకటించారు. వచ్చే నెల నవంబర్ 14, 15 మరియు 16 తేదీలలో ఈ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పవిత్ర కార్యం విజయవంతం అయ్యేందుకు చండూరు ప్రజలందరూ, భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. దేవాలయ నిర్మాణం మరియు తదితర అభివృద్ధి పనుల నిమిత్తం దాతలు, చందాదారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని దేవాలయ నిర్మాణ కమిటీ కోరింది. ప్రతిష్ఠా మహోత్సవానికి వచ్చే భక్తులందరికీ అన్ని ఏర్పాట్లు ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు.

# శివలింగానికి తాకిన సూర్యకిరణాలు



మేళ్లచెరువు అక్టోబర్ 14 మనం న్యూస్ : స్థానిక శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో బుధవారం అద్భుతం చోటు చేసుకుంది. ఉదయం వేళలో గర్భాలయంలో ఉన్న శివలింగానికి సూర్యకిరణాలు తాకినట్లు ఆలయ పూజారి విష్ణువర్ధన్ శర్మ తెలిపారు. ప్రతి సంవత్సరం దక్షిణాయంలో ఆశ్వీజ మాసంలో స్వామివారికి సూర్యకిరణాలు తాకుతాయని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా ఈ దృశ్యాన్ని అక్కడ ఉన్న భక్తులు తిలకించి భక్తి పారవశ్యంతో పూజలు జరిపించారు. సాయంత్రం వేళ పూజా కార్యక్రమాల్లో తెలంగాణ లోకాయుక్త కోర్టు విచారణ డీఎస్పీ అధికారి కోటేశ్వరరావు, స్థానిక ఎస్సై నవీన్ కుమార్, న్యాయవాది కమతం నాగార్జున, స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.శంబిరెడ్డి అర్చకులు ధనుంజయ్ శర్మ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఫ్లై ఓవర్ వద్దని ధర్నా

### అధికారులు అడ్డుకున్న షాప్ యజమానులు

తిరుమలగిరి అక్టోబర్ 14 (మనం న్యూస్) : తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని పూలే అంబేద్కర్ చౌరస్తాలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం వద్దని ఆ ప్రాంతంలోని శాపం యజమానులు రోడ్డుపై ధర్నాకు దిగారు. పనులు ప్రారంభించడానికి వచ్చిన నేషనల్ రోడ్డు అథారిటీ అధికారులు ఈ ఈ నిరంజని రెడ్డి, డి ఈ శ్రీధర్ రావు , ఏ ఈ రామరాజు లను అశీడగించారు. ప్లైఓవర్ నిర్మాణం చేసినట్లయితే తమ షాపులు నడవమని ఎంతోమంది ఉపాధి కోల్పోతారని వారికి చెప్పారు. అధికారులు పోలీస్ సిబ్బంది షాపు యజమానులకు నచ్చజెప్పి ప్రయత్నం చేసిన వారు వినక పోవడంతో అందరు షాపుల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటామని అధికారులు చెప్పారు. షాప్ ల యజమానులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, కందుకూరి ప్రవీణ్, బూర్గుల ప్రభాకర్, చిరు వ్యాపారులు షాపుల యజమానులు పాల్గొన్నారు,



# ఆపరేషన్ శుభ్రత -డ్రై డే పై అవగాహన కలిగి ఉండాలి

కోదాడ, అక్టోబర్ 14(మనం న్యూస్) : మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, అంటువ్యాధులు, డెంగ్యూ, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు గ్రామంలో ఆపరేషన్ శుభ్రత -డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి మందుల నాగయ్య పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, దోమల వృద్ధిని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తూ, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అవినాష్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ముఖంలో చిరునవ్వే లక్ష్యం

## సేవా సంకల్ప్ అభియన్‌లో అన్నదానం

### బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతారెడ్డి



కోదాడ, అక్టోబర్ 14(మనం న్యూస్): కోదాడ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా కోదాడ పట్టణంలోని శనగల రాధాకృష్ణ ట్రస్ట్‌లో మానసిక దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సూర్యాపేట జిల్లా బీజేపీ దివ్యాంగుల సెల్ జిల్లా కన్వీనర్ ఏమిరెడ్డి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చల్ల శ్రీలతరెడ్డి మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేసేలా జరుపుకోవడం అభినందనీయ మన్నారు. సమాజంలోని దివ్యాంగులు, నిరుపేదలు, వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఆప్యాయత, ఆదరణ అందించడంతో పాటు వారి ఆత్మగౌరవాన్ని కాపాడాలని, సమాజంలో సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సేవాభావంతో సమాజంలోని ప్రతి ఒక్కరినీ తమ కుటుంబ సభ్యులుగా భావించి పనిచేయడమే సేవా సంకల్ప్ అభియాన్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పేదలకు సహాయం చేయడం, అవసరమైన వారికి అండగా నిలవడం ద్వారా సమాజంలో సేవాభావాన్ని పెంపొందించవచ్చని అన్నారు. మానసిక దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఏమిరెడ్డి శంకర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్, దివ్యాంగుల సెల్ జోనల్ ఇన్‌చార్జి గోలి ప్రభాకర్, జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి, జిల్లా ప్రవాసి సెల్ కన్వీనర్ జల్లా జనార్దన్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పరశురామ్, బీజేపీ నాయకుడు సత్యరాజ్ పాల్గొన్నారు.

# ప్రజాధనం దుబారా ఆపాలి

## మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీల పెన్షన్లు తక్షణమే రద్దు చేయాలి

### బీసీ పీపుల్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొంగు వెంకటేష్ గౌడ్ డిమాండ్




చందూరు,మునుగోడు, అక్టోబర్ 14 (మనం న్యూస్) : మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ఎంపీలకు ప్రభుత్వాలు చెల్లిస్తున్న పింఛన్ల విధానాన్ని పూర్తిగా పునఃసమీక్షించి, వాటిని తక్షణమే రద్దు చేయాలని బీసీ పీపుల్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొంగు వెంకటేష్ గౌడ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వారికి ప్రజాధనం నుంచి జీవితాంతం పింఛన్లు చెల్లించడం ఎంతవరకు సమంజసమని ఆయన తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలు నిత్యావసర వస్తువుల ధరలు, విద్య, వైద్యం, నిరుద్యోగం వంటి తీవ్రమైన సమస్యలతో అల్లాడిపోతుంటే, మాజీ ప్రజాప్రతినిధుల భరణం కోసం ప్రభుత్వ ఖజానాపై అదనపు ఆర్థిక భారం మోపడం సరికాదన్నారు. గతంలో చట్టసభలలో ప్రాతినిధ్యం వహించిన వారిలో చాలామంది వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ రంగాల్లో స్థిరపడి, కోట్లాది రూపాయల ఆస్తులు కలిగి ఉన్నారని గుర్తుచేశారు. ఆర్థికంగా ఎంతో బలంగా ఉన్నవారికి ప్రజాధనం నుండి పింఛన్లు ఇవ్వడం ప్రజాధనాన్ని దుబారా చేయడమేనని ఆరోపించారు. "ప్రజాసేవ అనేది ప్రజలకు సేవ చేయడానికి లభించే ఒక బాధ్యత మాత్రమే గానీ, జీవితాంతం ప్రభుత్వ రాయితీలు, ప్రయోజనాలు పొందే వ్యాపారం కారాదు" అని బొంగు వెంకటేష్ గౌడ్ స్పష్టం చేశారు. ప్రజల పన్నుల సొమ్ము కేవలం ప్రజల సంక్షేమానికే వినియోగించాలని, అర్హులైన నిరుపేదలకు పింఛన్లు, నిరుద్యోగులకు ఉపాధి, పేదలకు మెరుగైన వైద్యం అందించడానికే ప్రభుత్వాలు పెద్దపీట వేయాలని కోరారు. ప్రజాప్రతినిధుల వేతనాలు, పింఛన్ల విధివిధానాలపై తక్షణమే సమగ్ర సంస్కరణలు చేపట్టి ప్రజాదరణ వినియోగంలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్సీగా గుజ్జ సత్యంకు అవకాశం ఇవ్వాలి

## పద్మశాలి మహాజన సంఘం తీర్మానం

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 14 (మనం న్యూస్): బీసీ హక్కుల సాధనతో పాటు విద్యా, వైద్య, సామాజిక సేవలు, చేనేత రంగాల్లో గుజ్జ సత్యనారాయణ అందిస్తున్న సేవలను గుర్తించి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించాలని భూదాన్ పోచంపల్లి పద్మశాలి మహాజన సంఘం తీర్మానం చేసింది. ఈ మేరకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు మాట్లాడుతూ బీసీల హక్కులు, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం కృషి చేస్తున్న గుజ్జ సత్యం సేవలను గుర్తించి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గుజ్జ సత్యంకు ఎమ్మెల్సీ పదవి కల్పించే అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. గుజ్జ సత్యం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడిగా, బీసీ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు, కులగణనలో న్యాయం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కోసం పోరాడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి బ్యాంకు మాజీ చైర్మన్ చిట్టిపోలు శ్రీనివాస్, పద్మశాలి చేనేత సంఘం అధ్యక్షుడు భారత లవకుమార్, కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, మహాజన సంఘం ఉపాధ్యక్షుడు భోగ నరసింహ, ప్రధాన కార్యదర్శి భరత బాలరత్నం, సహాయ కార్యదర్శి కడవేరు చంద్రమౌళి, కోశాధికారి సంఘం చంద్రయ్య, సభ్యులు గంజి అంజయ్య, గుండు పాండు, కర్నాటి అంజమ్మ, గౌరవ సలహాదారు తడక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చెయ్యాలి

## రాష్ట్రంలో పది సెంటర్ లు ఏర్పాటు చేయాలి

### బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పశ్య పద్మ

నల్లగొండ –అక్టోబర్ 14 (మనశీ న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల పరిశీలనకు 10 కేంద్రాలు ఏర్పాటు చేయాలని, విజయవాడ కేంద్రంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక కోర్టు వెంటనే అమల్లోకి తేవాలని, త్వరితగతిలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పశ్య పద్మ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. .అగ్రిగోల్డ్ బాధితుల సంఘం నల్లగొండ జిల్లా సమావేశం జి యాదయ్య చారి అధ్యక్షతన నల్గొండ మక్దూం భవన్ జరిగింది. ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ గడిచిన 12 సంవత్సరాలుగా పోరాడుతున్నా పాలకులు పట్టించుకోవటం లేదని భాదను వ్యక్తం చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వెంటనే మా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల పరిశీలనకు రాష్ట్రంలో 10 కేంద్రాలు ఏర్పాటు చేయాలని లేకపోతే బాధితులు వందల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందని, తద్వారా వారిపై ఆర్థిక భారం పడుతుందని చెప్పారు. తెలంగాణలో 3కి బదులు 10 కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాధితులకు సౌలభ్యంగా ఉంటుందని సూచించారు. అగ్రిగోల్డ్ భాదితులు ధైర్యంగా ఉండాలని సమస్య పరిష్కారానికి అసోసియేషన్ నాయకులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని చెప్పారు. కోర్టు పర్యవేక్షణలో అగ్రిగోల్డ్ భూములకు వేలం నిర్వహించాలని, భూములను చిన్నచిన్న కమతాలుగా చేసి బహిరంగ వేలం ద్వారా విక్రయించడం వలన అధిక మొత్తంలో డబ్బు సమకూరుతుందని చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వెరిఫికేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి రజిత ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి యాదయ్య చారి, టి శ్రీను, ఎన్ రూపలత, ఏం యాదగిరి ,వి మాలతి , ఎస్ జయప్రతప్ రెడ్డి,తండు వీరయ్య గౌడ్, ఎల్ వీరేష్ ,సయ్యద్ అలీ , పి లింగయ్య పున్నా శంకర్, రామకృష్ణ ,శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్, వెంకట చారి, వెంకటేశ్వర్లు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా పల్లా దేవేందర్ రెడ్డి , ఉపాధ్యక్షులుగా టి శ్రీను, ఎన్ రూపలత ,ఎం యాదగిరి, తండు వీరయ్య గౌడ్ ,ఎల్ వీరేష్, ప్రధాన కార్యదర్శిగా గన్నవరం యాదయ్య చారి ,సహాయ కార్యదర్శులుగా సయ్యద్ అలీ ,రవీందర్ రెడ్డి, వి మాలతి ,పి లింగయ్య, కోశాధికారిగా పున్న శంకర్ లను మరియు 28 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# చండూర్ పిహెచ్‌సీలో డిఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ

చండూర్ అక్టోబర్..14 మనం న్యూస్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా వైద్య & ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రాహుల్ సూచించారు. బుధవారం చండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, ఆస్పత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలును సమీక్షించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అర్హులైన బాలికలు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నిరోధక (హెచ్ పి వి) టీకాను తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి ఆయన సూచించారు. అనంతరం మందుల నిల్వలను, గడువు తేదీలను ,పలు రికార్డులను పరిశీలించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఆయన వెంట హెచ్ఈఈఓ అంజయ్య, రంజిత్, వైద్యాధికారి డాక్టర్ సంధ్య, హెల్త్ సూపర్వైజర్ వెంకటేశం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఉన్నారు.





## బీజేపీ ఎండోమెంట్ సెల్ మండల కో-కన్వీనర్‌గా పంజాల ప్రవీణ్ గౌడ్

బీబీనగర్, అక్టోబర్ 14 (మనం న్యూస్ ): మండల కేంద్రానికి చెందిన పంజాల ప్రవీణ్ గౌడ్‌కు బీజేపీ ఎండోమెంట్ సెల్ మండల కో–కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల ఎమ్మెల్సీ చిన్నమలై అంజిరెడ్డి చేతుల మీదుగా బుధవారం ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. తెలంగాణ ఎండోమెంట్ సెల్ ధార్మిక రాష్ట్ర కో–కన్వీనర్ నిరంజన్ దేశాయ్, సూర్యప్రకాష్ అన్నా వర్జుల, జిల్లా ఎండోమెంట్ సెల్ నాయకుడు సురకంటి జంగారెడ్డి సహకారంతో ఈ నియామకం జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పంజాల ప్రవీణ్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎండోమెంట్ సెల్‌ను మండల స్థాయిలో బలోపేతం చేయడంతో పాటు దేవాలయాల పరిరక్షణ, ధార్మిక కార్యక్రమాల ప్రోత్సాహం, హిందూ ధర్మ సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన పార్టీ నాయకులకు పంజాల ప్రవీణ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు అంకితభావంతో కృషి చేస్తానని పేర్కొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షిత ప్రసవం

సూర్యాపేట టౌన్, అక్టోబర్, 14 మనం న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు సురక్షితమైన సుఖ ప్రసవం జరుగుతుందన్న నమ్మకం ప్రజల్లో పెరుగుతుందని అందుకు జిల్లాలోని హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రిలో బుధవారం ఎన్ఆర్ఐ తన రెండవ ప్రసవం జరగడమేనని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి పెండెం వెంకట రమణ హర్షం వ్యక్తంచేశారు. తన రెండో ప్రసవం కొరకు ఇంగ్లాండ్ నుంచి నిహారిక హుజూర్ నగర్ లో సుఖ ప్రసవం జరిగిందని, తల్లి, నవజాత సురక్షితంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రసవం కొరకు సేవలందించిన వైద్యులు, సిబ్బందిని అభినందించారు.

### 17 వరకు ధృవ పత్రాలను సమర్పించాలి

జూలై 25 నా జాతీయ ఆరోగ్య మిషన్ లో భాగంగా కాంట్రాక్టు పద్ధతిలో 4 స్టాఫ్ నర్స్ ఉద్యోగ అవకాశాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల అనంతరం ఆయా సెలక్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ సర్టిఫికెట్ లను ఈ నెల 17 వరకు జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో పని వేళలలో సమర్పించాలని డిఎంహెచ్ఓ పెండెం వెంకట రమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఓల్డ్ సిటీ దుర్గా మాతకు లక్ష పుష్పార్చన

భూదాన్ పోచంపల్లి,అక్టోబర్ 14(మనం న్యూస్) : భూదాన్ పోచంపల్లి లో ని ఓల్డ్ సిటీ దుర్గా కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగోవ రోజు అమ్మవారు చండి అవతారం లో దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి లక్ష పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఓల్డ్ సిటీ దుర్గా కమిటీ అధ్యక్షులు అంకం సాయి,ప్రధాన కార్యదర్శి కట్కూరి లింగస్వామి గౌడ్,ఉపాధ్యక్షులు వంగూరి భానుచందర్,కోశాధికారి చెరుకు వెంకటేష్,సహ కార్యదర్శులు చెరుకు శ్రీకాంత్,చేరాల శ్రీకాంత్,శెట్టి మని,సంయుక్త కార్యదర్శి మైల మధు,ఇతర కమిటీ సభ్యులు,గౌరవ సలహాదారులు,గౌరవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

చౌటుప్పల్, అక్టోబర్ 14(మనం న్యూస్) : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో బుధవారం లయన్స్ కుటుంబ సభ్యులు, మహిళలు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొగుదాల పావనిరమేష్‌గౌడ్ హాజరై మహిళలకు బహుమతులు అందజేశారు.



ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎమ్‌డి.అత్తార్‌పాషా, దాచేపల్లి ప్రకాశ్‌గుప్తా, రాజు, బత్తిని రఘు, మొగుదాల రమేష్‌గౌడ్, కొసనం రాంరెడ్డి, చింతల ప్రభాకర్‌రెడ్డి, వనం రాజు, పోలోజు రాజు, మహిళలు పాల్గొన్నారు.

## చండీదేవి అవతారంలోని దుర్గాదేవికి పూజలు

చౌటుప్పల్, అక్టోబర్ 14(మనం న్యూస్) : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం చండీ దేవి అవతారంలోని దుర్గాదేవికి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వెన్‌రెడ్డి సంధ్య, డాక్టర్ ఉజ్జిని మంజుల ఆధ్వర్యంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన, లలిత సహస్రనామ పారాయణం, అష్టోత్తర శతనామవలి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి



ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయకమిటీ ఛైర్మన్ బొబ్బిళ్ల మురళి, ధర్మకర్తలు వరకాల రవిగౌడ్, ఆవుల యేసు, గుగులోతు అరుణ, మహిళా భక్తులు పెద్ది స్వాతికిశోర్‌శర్మ, చింతల కరుణ, పోలోజు శ్రీలత, ముటుకులోజు నీరజ, వనం మమత, సూరోజు శోభారాణి, జూకంటి రేవతి, నిమ్మల ఆండాలు, మామిడి వెంకటమ్మ పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరికి భారీ జరిమానా

**ఒకరికి రూ.10 వేలు..**
**మరొకరికి రూ.15 వేలు ఫైన్**

**మద్యం సేవించి వాహనాలు నడపొద్దు : సీఐ సూర్యనాయక్**

బీబీనగర్, అక్టోబర్ 14 (మనం న్యూస్): మద్యం సేవించి వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు భువనగిరి న్యాయస్థానం జరిమానాలు విధించింది. బీబీనగర్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడిన వీరిని బుధవారం స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్, భువనగిరి కోర్టులో హాజరుపరిచారు. కేసులను



విచారించిన న్యాయస్థానం హైదరాబాద్‌లోని బాలాపూర్‌కు చెందిన అనిల్ కుమార్‌కు రూ.10 వేలు జరిమాన, యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం భీమినపల్లికి చెందిన లక్ష్మయ్య కుమారుడు బుర్గుదాసుకు రూ.15వేలు జరిమానా విధించింది. ఈ సందర్భంగా బీబీనగర్ సీఐ సూర్యనాయక్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించా రు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## చైతన్యవంతంగా నవరాత్రోత్సవాలు

### నాలుగవ రోజు మహా చండీ జగన్మాత దర్శనం

చండూరు, అక్టోబర్ 14, మనం న్యూస్ : చండూరు పట్టణంలో విరాజిల్లుతున్న చారిత్రక ప్రసిద్ధి గాంచిన శ్రీ మార్కండేశ్వర స్వామి వారి దేవాలయం భక్తులతో కళకళలాడుతోంది. ఆలయంలో అత్యంత వైభవంగా జరుగుతున్న వేడుకలలో భాగంగా, నాలుగవ రోజు సందర్భంగా భక్తులకు సాక్షాత్తు మహా చండీ జగన్మాత రూపంలో అమ్మవారు దివ్య దర్శనమిచ్చారు. సృష్టిలోని సకల శక్తులకు మూలమైన చండీ స్వరూపిణిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో, విద్యుత్ దీపకాంతులతో అలంకరించి నిర్వహించిన విశేష పూజలు, కుంకుమార్చనలు మహిళలు బతుకమ్మ



ఆటపాటలతో దేవాలయ ప్రాంగణం అంతా భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు మరియు కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

### అమ్మవారి విశిష్టత

సకల భయ నివారిణి: మహా చండీ జగన్మాత దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం అవతరించిన ఆదిశక్తి. ఈ అమ్మవారిని దర్శించుకోవడం వల్ల శత్రు బాధలు, భయాలు తొలగిపోయి ధైర్యం, ఆత్మస్థైర్యం చేకూరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఐశ్వర్య ప్రదాయిని: భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిస్తే ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పురాణ వచనం.

# డబుల్ రోడ్డు పనులతో దుమ్ము దుమారం!

**నీళ్లు చల్లే దిక్కులేదు.. ప్రజల ఆరోగ్యంపై పట్టింపేది?**

**శ్వాసకోశ సమస్యలతో ప్రజల సతమతం.. అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం**



మాడుగులపల్లి అక్టోబర్ 14 (మనం న్యూస్) : అభివృద్ధి పనుల పేరుతో ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టడం ఎంతవరకు సమంజసం? రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నప్పుడు కనీసం నీళ్లు చల్లి దుమ్మును నియంత్రించలేని పరిస్థితి ఎందుకు ఏర్పడింది? సంబంధిత అధికారు ల పర్యవేక్షణ ఎక్కడ? మాడుగులపల్లి మండల కేంద్రం నుంచి మోత్కూరు, చిరుమర్తి మీదుగా ఎల్లమ్మగూడెం వరకు చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణ పనుల తీరుపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**దుమ్ముతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు**

రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా మట్టి లోడుతో రాకపోకలు సాగిస్తున్న వాహనాల కారణంగా పెద్దఎత్తున దుమ్ము వ్యాపిస్తోంది. రోడ్డుపై వాహనాలు వెళ్లిన ప్రతిసారీ దుమ్ము మేఘాలు కమ్ముకుంటుండటంతో వాహనదారులు, పాదచారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్లలోకి దుమ్ము చేరుతుండటంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. కనీసం రోడ్డుపై నీళ్లు చల్లి దుమ్మును నియంత్రించాల్సిన చర్యలు కూడా సక్రమంగా చేపట్టడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజారోగ్యంతో చెలగాటమా?**

నిత్యం దుమ్మును పీల్చుకోవాల్సి రావడంతో శ్వాసకోశ సమస్యలు, అలర్జీలు, దగ్గు, ఇతర అనారోగ్య సమస్యలు ఎదు-రవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, ఇప్పటికే శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారికి ఈ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోంది. వైద్య చికిత్సల కోసం ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని, మందులు, చికిత్సల కోసం అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు.

**కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై చర్యలేవీ?**

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు రోడ్ల నిర్మాణం చేపట్టడం అభివృద్ధిలో భాగమే. అయితే, ఆ అభివృద్ధి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించేలా ఉంటే ఎలా? నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో క్రమం తప్పకుండా నీటిని చల్లడం, మట్టి రవాణా చేసే వాహనాల ద్వారా దుమ్ము వ్యాపించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం వంటి కనీస చర్యలు చేపట్టాల్సిన బాధ్యత కాంట్రాక్టర్‌పై లేదా? పనులను పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులకు ఈ సమస్య కనిపించడం లేదా? అన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

**అధికారులు ఇప్పటికైనా స్పందించేనా?**

ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి సంబంధిత అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పర్యటించాలని స్థానికులు కోరుతున్నారు. రోడ్డుపై క్రమం తప్పకుండా నీటిని చల్లేలా చర్యలు తీసుకోవడంతోపాటు, మట్టి రవాణా చేసే వాహనాల వల్ల దుమ్ము వ్యాపించకుండా తగిన నియంత్రణ చర్యలు అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతతోపాటు ప్రజారోగ్యానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని, నిబంధనలు పాటించని కాంట్రాక్టర్‌పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన అభివృద్ధి పనులే వారికి అనారోగ్య సమస్యలను తెచ్చిపెడితే ఇక ఆ అభివృద్ధికి అర్థమేమిటి? ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అధికార యంత్రాంగం ఇప్పటికైనా మేల్కొని చర్యలు చేపడుతుందా? లేక ప్రజలు దుమ్ము కష్టాలను భరిస్తూనే ఉండాలా? అన్నది వేచి చూడాల్సిందే.



## వైభవంగా కట్ట మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ



భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 14 (మనం న్యూస్): పట్టణంలోని పెద్ద చెరువు వద్దగల శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణం, నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భాగంగా బుధవారం భక్తిశ్రద్ధలతో, వేదమంత్రాల నడుమ వైభవంగా ప్రారంభమైంది. విగ్రహ దాతలు మెరుగు గోపాల్ యాదవ్ ధర్మపత్ని చైతన్య చే విగ్రహ ప్రతిష్ఠ చేసారు. బలిప్రదానం, బలిహరణము, పూర్ణాహుతి, మంగళ హారతి, మంత్ర పుష్పము నిర్వహించారు. అనంతరం మెరుగు మల్లయ్య యాదవ్, ధర్మపత్ని అంతమ్మ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమము చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముప్పిడి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు ఇబ్రహీంపట్నం అంజయ్య, గుణంగారి దినేష్ రెడ్డి, పోతగల్లు దానయ్య, కొమ్ము లక్ష్మణ్, గౌరవ సలహాదారులు బొక్క బాల్ రెడ్డి, కోయ్యడ నరసింహ, గునిగంటి మల్లేష్, చేరాల నరసింహ, ఉపాధ్యక్షులు మెరుగు బాలకృష్ణ యాదవ్, కేసారం బాల్ రెడ్డి, నల్ల నాగేశ్వర్, ప్రధాన కార్యదర్శి దొడ్డమోని దినేష్ యాదవ్, సహాయ కార్యదర్శులు సంకు నరసింహ, గోర్కంటి బాలయ్య, దొడ్డమోని ప్రభాకర్, కోశాధికారి మోటె మహేష్, వంగూరి సైదులు, కొమ్ము చంద్రయ్య, సాంస్కృతిక కార్యదర్శి సొల్లు శంకరయ్య, సహాయ సాంస్కృతిక కార్యదర్శి సైదులు సత్యనారాయణ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# చౌటుప్పల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి

**మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావనిరమేష్‌గౌడ్**



చౌటుప్పల్, అక్టోబర్ 14(మనం న్యూస్) : చౌటుప్పల్ మున్సిపాలిటీని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తానని చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావనిరమేష్‌గౌడ్ అన్నారు. బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పావని ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పట్టణంలోని మహిళలు, మహిళా ప్రతినిధులు బతుకమ్మ ఆట ఆడిపాడారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పావని మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అన్నారు. గాంధీ పార్కులో మహిళ లందరూ ఒకే చోట చేరి సాంప్రదాయ బద్ధంగా బతుకమ్మల ను పేర్చి ఆటపాటలతో సందడిచే శారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. చైర్‌పర్సన్ పావని పట్టణ ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, వైస్‌చైర్మన్ గోశిక వినయ్‌కుమార్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పట్టణ మహిళలు పాల్గొన్నారు.







# పింఛన్ దరఖాస్తులను పరిశీలించిన డీఆర్డీఓ

**అర్హులైన వారికి పింఛన్ మంజూరుకే పరిశీలన**

పెన్ పహాడ్ అక్టోబర్ 14 (మనం న్యూస్): మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను సూర్యాపేట జిల్లా డీఆర్డీఓ పిడి సన్యాసయ్య బుధవారం స్థానిక మండల అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ధర్మపురం, మహమ్మదాపురం, రంగయ్య గూడెం, భక్తాలపురం, గాజుల మల్కాపురం, చిన్న సీతారాం తండా, చెట్ల ముకుందాపురం, తంగేళ్లగూడెం గ్రామాల్లో దరఖాస్తులను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా పింఛన్లు మంజూరు చేయడం కోసమే దరఖాస్తుల్లోని వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, ఎంపిఓ బీస్ రాజేశ్వర్, ఏపీఓ రవి, ఏపిఎం అంజయ్య, పంచాయతీ కార్యదర్శులు, దరఖాసుదారులు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతకు సీఐ సూర్య నాయక్ పూజలు

బీబీనగర్, అక్టోబర్ 14 (మనం న్యూస్): మండల కేంద్రంలో శ్రీ దుర్గమాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో బీబీనగర్ సీఐ సూర్య నాయక్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సూర్య నాయక్ ను స్థానిక సర్పంచ్ పంజాల శ్రీనివాస్‌గౌడ్ సన్మానించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ ఉప్పలంచి శ్రీకాంత్, శ్రీ దుర్గమాత ఉత్సవ కమిటీ సభ్యులు నరేష్, శ్రవణ్, గౌతమ్, సాయి, శివ, భరత్‌తో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా కొనసాగుతున్న శరన్నవరాత్రోత్సవాలు

పెన్ పహాడ్, అక్టోబర్ 14 (మనం న్యూస్) : మండలంలోని పలు గ్రామాలలో శరన్నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం నాలుగో రోజు ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మహాచండీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. మండల కేంద్రంలోని మీ సేవ వద్ద శ్రీ దుర్గాభవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో విజయ్ కృష్ణ శర్మ, అదేవిధంగా అనంతారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మహంకాళి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో నాగరాజు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ దుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో నేడు సాయంత్రం 6 గంటలకు మండపం వద్ద అదేవిధంగా అనంతారంలో మహంకాళి యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 6 గంటలకు దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని, అన్నప్రసాదమును స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో శ్రీ దుర్గాభవాని యూత్ సభ్యులు మెంతబోయిన మల్లేష్, గుండెబోయిన గణేష్, మున్న రవి, ముండ్ల గోపి, గుండెబోయిన నవీన్, మల్లయ్య, మున్నా చిన్నకొమ్ములు, మహంకాళి యూత్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, తుమ్మకొమ్మ సంజయ్, నల్లపాటి హేమంత్, మామిడి మహేష్, నీలకంఠం జానకిరామ్ రజిత, రథం మహేందర్, సాయి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


పెన్‌పహాడ్‌లో శ్రీ దుర్గాభవానీ యూత్ ఆధ్వర్యంలో...


అనంతారంలో మహంకాళీ యూత్ ఆధ్వర్యంలో....

# ఆలయంలో కుల వివక్షకు నిరసనగా బీజేపీ ఎస్సీ మోర్చా ధర్నా

**24 గంటల్లో నిందితులపై కేసు నమోదు చేయాలి**

**బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్ కుమార్**



వనపర్తి అక్టోబర్ 15 (మనం ప్రతినిధి) : పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో ఆలయంలోకి దళితుడిని అడ్డుకున్న ఘటనను నిరసిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం భారీ ధర్నా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్, డీఎస్పీ, పలు ఎస్సీ కుల సంఘాలు మద్దతు తెలిపాయి. మంగంపల్లి గ్రామంలో కుటుంబంతో కలిసి ఆలయానికి వెళ్లిన సుధీర్ అనే వ్యక్తిని కుల వివక్షతో అడ్డుకున్నారని, ఇందులో వనపర్తి ఎమ్మెల్యే మేనమామ వెంకట్రాంరెడ్డి పాత్ర ఉందని బీజేపీ నేతలు ఆరోపించారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ "స్వతంత్ర భారతంలో రాజ్యాంగం సమాన హక్కులు కల్పించినా దళితులపై వివక్ష కొనసాగడం హేయం. అధికార పార్టీ అండతో దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం" అని మండిపడ్డారు. వెంకట్రాం రెడ్డిపై తక్షణమే ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని, 24 గంటల్లో చర్యలు తీసుకోకపోతే అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు చేపడతామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామన్నగారి వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, పెద్ది రాజు, మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, పట్టణ అధ్యక్షుడు బత్తిని మధుసూదన్, వారణాసి కల్పన, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము చిన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు సత్వర పోలీస్ సేవలు

మొదటి పేజీ తరువాయి

అని జిల్లా ఎస్పీ కె. నర్సింహ ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కోదాడ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులతో నిర్వహించిన నెలవారీ సమీక్ష సమావేశంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, కేసుల దర్యాప్తు, నేరస్తులకు శిక్షలు పడేలా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తూ బాధితులకు సత్వర న్యాయం అందించాలని, పోలీస్ సేవలు అందించడంలో ఎలాంటి ఆలస్యం చేయవద్దని సూచించారు. సామాజిక అంశాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తం చేయాలన్నారు. కేసుల దర్యాప్తులను ఆలస్యం చేయకుండా నిర్ణీత గడువులో పూర్తి చేసి, నిర్దేశించిన సమయంలోనే కోర్టులకు పంపించాలని ఎస్పీ సూచించారు. దర్యాప్తు సమయంలో సాక్ష్యాధారాలను పక్కాగా సేకరించి, నమోదు చేయాలని, కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. నేరాల నియంత్రణతో పాటు కేసుల్లో శిక్షల శాతం పెరిగేలా పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. దొంగతనాల నివారణలో భాగంగా బ్యాంకులు, ఏటీఎంలు, ఆర్థిక లావాదేవీలు నిర్వహించే కేంద్రాల వద్ద భద్రతా చర్యలను పటిష్టం చేయాలని, బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిఘా పెంచాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, భౌతిక దాడులు, మద్యం మత్తులో వాహనాలు నడపడం వంటి ఘటనలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. పట్టణాల్లో న్యూసెన్స్ సృష్టిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యక్తులను గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. రోడ్లపై ఆక్రమణలను అరికట్టి, ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పేకాట, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచి, సమాచారం సేకరించాలని, వాటికి పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అవసరమైన చోట బైండోవర్ చర్యలు చేపట్టి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ మగ్దుం అలీ, సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, క్లూస్ టీం ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు శివశంకర్, చరమంద రాజు, రామకృష్ణారెడ్డి, ప్రతాప్ లింగం, ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫామ్-18 ద్వారా గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు పెంచాలి

మొదటి పేజీ తరువాయి

బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించనున్నందున, అవసరమైన జంబో బ్యాలెట్ బాక్సులను ముందుగానే గుర్తించి ఏర్పాట్లు చేసుకోవాలని పోలింగ్ స్టేషన్ల నోడల్ అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో రాజకీయ పార్టీల సమావేశాలు నిర్వహించి, ఓటరు నమోదు ప్రక్రియపై సమన్వయంతో పనిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి దశరథ, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి హాజరయ్యారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

**అంకిరావుపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో మంత్రి జూపల్లి**



కొల్లాపూర్ 14 అక్టోబర్ (మనం న్యూస్) : అంకిరావుపల్లి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించారు. నూతన గృహాల్లోకి అడుగుపెట్టిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి సౌకర్యం కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. సొంతింటి ద్వారా పేద కుటుంబాలకు భద్రత, భరోసా కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ఈ పథకం దోహదపడుతోందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. మహిళలు, రైతులు, పేద కుటుంబాల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.